# శర్మ కాలక్షేపం కబుర్లు



## పీత్వా పీత్వా పునః పీత్వా..



# శర్మ కాలక్షేపంకబుర్లు

## *పీత్వా పీత్వా పునః పీత్వా..*

నా

కష్టేఫలే

బ్లాగులో ప్రచురింపబడినవి.

**https://kastephale.wordpress.com**

# శర్మ కాలక్షేపంకబుర్లు


1. సనాతన ధర్మం.
2. స్త్రీ స్వావలంబన
3. సెలవా?

4. అమ్మయ్య! జ్వరం తగ్గిందండి.
5. ఏఱువాకా సాగారోరన్నో చిన్నన్నా

6. నెల తక్కువైనా...
7. ఉభయ భ్రష్టత్వం ఉపరి సన్యాసం.
8. తూర్పుకు తిరిగి దణ్ణం పెట్టండి
9. హామీ....
10. పారుబాకీ వసూలు............
11. విల్లు అనే మరణ శాసనం.
12. మనసు.
13. .......చింతాసక్తః
14. మరణమే.......
15. ప్రాప్తం
16. జీవిత పాఠం.
17. పేరు కుంపటి
18. కర్తరి?-కార్మిక సంక్షేమం.
19. చేతకానివాళ్ళు.
20. ముమ్మారు.

21. మార్పు చూసిన తరం.
22. సెలగ
23. ఆరోగ్య రహస్యం.
24. ఏమయ్యారు?

25. శత్రువు

26. యాచకో…
27. భట్టువారి రావిచెట్టు.
28. న్యాయమైన సొమ్ము.....
29. వితండవాదం అంటే.
30. ఇంటి పేర్లు
31. ఎవరిని దండించాలి?
32. ఎవరిని దండించాలి?-తీర్పు.
33. పుష్కరాలు.
34. ఆశావాదం.
35. కార్బైడ్ పై దాడులు-ఆహార పదార్థాలు/పండ్లు/నిలవ చేయడం.
36. కల్తీ బాబూ, కల్తీ,కల్తీ
37. జర / రుజ.
38. సింహావలోకనం.
39. అన్నన్నా!
40. అమ్మమ్మా!
41. చచ్చి బతికిన అర్జునుడు

42. అన్నద్వేషం.........
43. చాదస్తం
44. పీత్వా పీత్వా పునః పీత్వా..
45. మొక్కు.....
46. నమస్సులు-వివరణ.
47. ఊయల.

48. ముష్టి
49. అలా మొదలయింది మళ్ళీ
50. వేదం లో నెలల పేర్లు.

**51. విధి**

**52. గుడ్డిదాని పోరు…..**

**53. కో అంధో?**

**54. అర్ధ చంద్ర ప్రయోగం.**

**55. ప్రశ్నోత్తరావళి**

**56. కాటికి కాళ్ళు జాపడం.**

**57. ఒత్తిడి. (టెన్షన్)**

**58. అమృతలత**

**59. చిన్నప్పుడు తాగిన దొండాకు పసరుతో….**

**60. ఉగ్గు**

**61. అమీతుమీ**

**62. కల్లుపొర**

**63. జీవితం-పరమపద సోపాన పటం.**

Posted on **జనవరి 7, 2015**

11
**1.సనాతన ధర్మం.**

……….భరతవర్షే భరతఖండే…… …. వేలవేల తరాలుగా, నిత్యమూ సంకల్పంలో భారతీయులు  చెప్పుకునే మాటలు. భరతవర్షమేంటి? భరత ఖండమేమని అనుమానం వస్తుంది. ప్రస్తుతం ఇరాన్, ఇరాక్ లనుంచి ఆస్ట్రేలియా దాకా ఉన్న భూభాగమే భరత వర్షం, అందులో మూడు సముద్రాలూ హిమాలయాలూ హద్దులుగా ఉన్నదే భరత ఖండం. ఇందులో నివసించేవారంతా భారతీయులు. మతం అంటే ఆలోచనా విధానమనీ అర్ధముంది. ప్రపంచంలోని మతాలన్నీ భరతదేశం చుట్టూనూ, భరతదేశంలోనూ మాత్రమే పుట్టాయి. ఈ ఆలోచనా విధానం ఏమిటీ? అదే భగవంతుని చేరుకునేందుకు ఒకరు, మరొకరు, వేరు వేరుగా చెప్పినవే మతాలు. ఒక మతానికి, ఒక ప్రవక్త, ఒక మతగ్రంధం, వారి ఆలోచనలు ప్రతిబింబిస్తూ ఉంటాయి. ఇది అన్ని మాతాలకూ ఉంది, మరి హిందూ మతానికో? ఇటువంటి ప్రవక్తాలేడు, ఒక ప్రత్యేకించిన మతగ్రంధమూ లేదు. సుమారు రెండు వేల సంవత్సరాల పైబడిన కాలంలో ప్రపంచంలో ఉన్నది, ఎక్కువమంది ఆచరించినది సనాతన ధర్మం. అప్పటినుంచీ భరత దేశం మీద, సనాతన ధర్మం మీద, కొంతమంది తిరుగుబాటు చేసి సృష్టించుకున్నవే నేటి మతాలు. అన్ని మతాలూ భరత ఖండం మీద అందులోని ప్రజలపైన, వారనుసరిస్తూ వచ్చిన సనాతన ధర్మం మీద దండయాత్ర చేసి వారి మతాల్ని కత్తితో స్థాపించారు. ఇదంతా చరిత్రే. ఇలా కొత్తగా వచ్చిన మతాలవారు మన సనాతన ధర్మాన్ని కూడా వారి మతంతో పాటు సమానం చేసి మనదీ హిందుమతమనీ, మనమంతా హిందువులమనీ పేరు పెట్టేరు. ఈ హిందు శబ్దం కూడా సింధు శబ్ద అపభ్రంశమే.. మనదేశానికి హిందూ దేశం, హిందూస్థాన్ అని పేరుపెట్టి పిలవడం ప్రారంభించారు. ఆ తరవాత వచ్చినవాళ్ళు ఈ దేశాన్ని ఇండియా అన్నారు. ఇప్పుడు మన దేశం పేరు ‘ఇండియా దటీజ్ భారత్’ అని భారతరాజ్యాంగంలో మొదటిలో రాసుంటుంది. ఇప్పుడు మనం అనుసరిస్తున్నది హిందూ మతమని అనకూడదు, దీనిని సనాతన ధర్మం లేదా సనాతన జీవన విధానమనే

Posted on **మార్చి 25, 2015**

4

**7.ఉభయ భ్రష్టత్వం ఉపరి సన్యాసం.**

ఉభయ భ్రష్టత్వం ఉప్పరి సన్యాసం, అంటారు గాని, అసలు మాట ఉభయ భ్రష్టత్వం ఉపరి సన్యాసమే. ఒక చిన్న కథ చెప్పుకుందాం, దీని గురించి….

ఒక పల్లెలో ఒక బ్రహ్మచారి, చదువు సంధ్య అంటలేదు. తల్లి తండ్రులు పోరినా వీడు మారలేదు. తండ్రి ఉన్నంతకాలం పోషించాడు, కాలం చేశాడు. ఆ తరవాత తల్లీ, 'కన్నందుకు కర్మ' అనుకుని కష్టపడి వీడిని పోషించింది. వయసుపెరిగింది, ఒళ్ళు పెరిగిందికాని బుద్ధి పెరగలేదు. ఏదైనా పని చేసి పొట్టపోసుకోవాలనే ఆలోచనేలేదు. తల్లీ కాలం చేసింది.అప్పటికి బుద్ధి రాలేదు. ఇప్పటికి వీడికి పిల్లనిచ్చేవాడే కనపడలేదు. వీణ్ణి చూస్తేనే ఆడపిల్లలు జడుసుకునే పని అయిపోయింది. తల్లిపోయిన తరవాత తిండి గడవడమే కష్టమూ అయిపోయి, ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉండగా, ఒక రోజు ఒక స్వాములవారు ఆ ఊరురావడం జరిగింది.

స్వాములవారిని శిష్యులు పల్లకి పై తీసుకు వచ్చారు. స్వామి మౌనంగా ఉన్నారు, ఊరివారంతా స్వామికి శిష్యులకు ఆదర గౌరవాలు నెరపుతున్నారు. పాద పూజలు జరుగుతున్నాయి, విందులూ జరుగుతున్నాయి. స్వామీజీ శిష్యులకు కూడా ఊరివారు గౌరవం ఇస్తున్నారు. ఇది చూసిన బ్రహ్మచారికి తానుకూడా సన్యాసం తీసుకుంటే ఇలా జరుగుతుంది కదా! స్వామీజీ మాటాడింది లేదు, మౌనంగా ఉన్నారు కదా! సన్యాసం బాగున్నట్టే ఉందనుకుని,సంన్యాసం అంటే ఇంతే అనుకుని, స్వామీజీ దగ్గరకు చేరి "స్వామి, నేను బ్రహ్మచారిని,తల్లి తండ్రులు గతించారు, వారి మరణం చూసి నాకు విరక్తి కలిగిందని, సన్యాసం ఇప్పించ"మని కోరేడు. ఇది విన్న స్వామి "సన్యాసం అంత తేలికైనది కాద"ని చెబుతూనే కొంత కాలం శిష్యునిగా ఉండమన్నారు. ఇదే బాగుందనుకుని, ఆకలి బాధ

Posted on జూలై 20, 2015

8

**27.భట్టువారి రావిచెట్టు.**

పెద్దాపురం సంస్థానాన్ని శ్రీశ్రీశ్రీ శ్రీవత్సవాయి తిమ్మ జగపతి ప్రభువుగా పరిపాలిస్తున్నకాలం. శ్రీవారి సంస్థానం లో నవరత్నాలుగా కవులు ఉండేవారట, కళలకు కాణాచి పెద్దాపురం. ఆ నవరత్నాలలో అప్పటికే వృద్ధులైన శ్రీ షణ్ముఖి వీరరాఘవ కవిగారొకరు, వీరిని ప్రభువు తాతగారు అని సంబోధించేవారట,ఇతరులు భట్టువారనేవారు.. రాజ్యం సుభిక్షం కాని ప్రభువులకొకటే చింత, సంతాన భాగ్యం లేకపోవడం. రాజదంపతులను పీడిస్తున్న బాధ, ఇది గమనించిన రామ మంత్రోపాసకులైన కవిగారు మండల కాలం దీక్షవహించి, తదుపరి రాజదంపతులను పుత్రుడు కలిగేలా ఆశీర్వదించేరు. రాజదంపతులకు మగబిడ్డ కలిగేడు, ఆ శుభ సందర్భం లో రాజదంపతులు కవిగారికి నూరు ఎకరముల భూమిని బహుమతిగా, కవిగారి స్వగ్రామం అనపర్తిలో, ఊరికి పశ్చిమంగా ఒక కిలో మీటర్ దూరంలో,పట్టా ఇచ్చారు. ఈ పొలం మధ్యలో కవిగారొక రావి మొక్క నాటారు, రాక్షస నామ సంవత్సరంలో, 17వ శతాబ్దంలో. కవిగారు గతించారు కాని రావిచెట్టు పెరుగుతోంది. కాలం గడిచింది.



ఇదిప్పుడెందుకొచ్చిందీ? మొన్న ఈ రావిచెట్టు గురించి ఒక కరపత్రం వేశారు, అది నాదృష్టికి వచ్చింది. వెతుక్కుంటూ భట్టువారింటికి చేరాను. వారు ఆదరంతో ఆహ్వానించారు, రావి చెట్టు వివరమూ చెప్పారు. అనుమానం అడిగితే, ''భట్టువారు= కవిగారు,కవిరాజు( కాలంలో, ప్రజలనోట భట్టురాజు కాస్తా భట్రాజు అయింది ) భట్టురాజు అంటే కవిరాజు అని అర్థం కదా!'' అన్నారు. రాక్షసనామ సంవత్సరం, 17వ శతాబ్దం, తిమ్మ జగపతి మహారాజును పోల్చుకుంటూ, చెట్టు వయసుపోల్చుకుందామనుకున్నా.

రాక్షసనామ సంవత్సరం క్రీస్తు శకంలో వచ్చిన సంవత్సరాలు.

27

**30.ఇంటి పేర్లు**

పంతులుగారూ మీ ఇంటిపేరు చిత్రంగా ఉంటుందండీ అన్నాడోరోజు మా సత్తి బాబు.

మనిషిని గుర్తించడానికే పేరు. ఒకే పేరున్నవాళ్ళు ఎక్కువమంది ఉంటే, పేరుకి చిన్న, పెద్ద; నలుపు,ఎరుపు కలపడం ఇలా చాలా ప్రక్రియలు చేశారు మనవారు. వ్యక్తిని గుర్తించడానికి పేరయితే కుటుంబాన్ని గుర్తించడానికి ఇంటిపేరు చేర్చారు. అందులో భాగమే ఈ ఇంటిపేర్లుకూడా, మన తెనుగునాట. మా ఇంటిపేరుగురించి చెబుతా విను.

''ఒజ్జ'' అంటే గురువు అని అర్ధం. మా పూర్వీకులంతా గురువులు. నేటివారు మనదగ్గర చదువులేమున్నాయండీ, అంతా తెల్లోడి చదువుతప్పించీ అంటున్నారు విజ్ఞులు. అంతెందుకు మన గుళ్ళు కూడా మనం కట్టుకోలేదు, మనకేం చేతకాదు, అక్కడెక్కడో ఒక గుడి కనపడిందిటా మన గుడిలాగా, అందుకు మనం ఆ గుడి నమూనా కాపీ కొట్టేశాం, అని రాసేశాడో తెల్లోడు. అదిగో అదిపట్టుకున్నాం, గుడికూడా మనదికాదన్న పరిస్థితికి మన బుర్రలెదిగిపోయాయి.కల్లూరు కాలిపోయినా విల్లూరు విరిగిపోయినా మనం మారం, అన్నట్టు ఈ కల్లూరు, విల్లూరు ఇంటిపేర్లు. ఆ రోజుల్లో చదువంటే, వేదం, తర్కం, న్యాయం, మీమాంస, ఆర్థిక శాస్త్రం, ఆయుర్వేదం, వాస్తు కంగారు పడిపోకు, వాస్తు అంటే నేటి సివిల్ ఇంజనీరింగ్, దీనిని చండాలం చేసిపారేసి ఇలా తయారు చేశారు. ఇలా చాలా విద్యలుండేవి, అన్నీ ప్రజా జీవితానికి అవసరమైనవే. ఈ విద్యలు చెప్పేవారినే ఒజ్జలు అనేవారు. వీరు సంఖ్య రాను రాను పెరిగింది, మరి వీరిని గుర్తించడమెలా? మొదటగా ఒజ్జల అనేది ఆ తరవాత ఇంకాకావలసివచ్చి మంచనఒజ్జల,అనంత ఒజ్జల, కాశీఒజ్జల, మాచనఒజ్జల,రుద్రాఒజ్జల, సింఘాఒజ్జల,గోవిందఒజ్జల,మల్లాఒజ్జల, ఇలా ఒజ్జలకి ముందు మరొక విశేషణం అదిపేరుకావచ్చు మరొకటికావచ్చు తగిలించేరు. ఇలా మా ఇంటిపేరు మాచనఒజ్జల కాని కాల క్రమేణ మార్పులొచ్చాయి, అందుకు ఇది కాస్తా ''మాచనవఝుల'' అయి కూచుంది, ''ఒజ్జల''

## 36.కల్తీ బాబూ, కల్తీ,కల్తీ

శ్రీ విన్నకోట నరసింహారావుగారొక మెయిలిస్తూ కల్తీలని గుర్తించడమెలా అని తెలిపారు, దాని స్ఫూర్తితో ఈ టపా. పాతరోజుల్లోనూ కల్తీ ఉందిగాని ఇంత దారుణంగా లేదనిపిస్తుంది.నేటి రోజుల్లో కల్తీ దారుణమైన స్థితికి చేరిపోయి ఆరోగ్యాలు చెడి కేన్సర్లకి కారణం అవుతోంది. ఘనతవహించిన ప్రభుత్వాలు నిమ్మకి నీరెత్తినట్టున్నాయి. వ్యాపారస్థులదే రాజ్యం.

పాతరోజుల్లో బియ్యంలో రాళ్ళు,బెడ్డలు కల్తీ చేసేవారు, నేడు బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కల్తీ చేసేస్తున్నారు, వీటిని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నారట. చూడటానికి ఇవి మామూలు బియ్యం లాగానే ఉంటాయట, ఉడుకుతాయట కూడా, తింటే మాత్రం కేన్సర్లొస్తాయట.

కందిపప్పులో కేసరిపప్పు, మిగిలిన పప్పులన్నిటిలోనూ ఏదో ఒక పప్పు కల్తీ చేస్తూనే ఉన్నారు.

పంచదారలో నూక కల్తీ, టీపొడిలో రంపపుపొట్టు, కాఫీలో చింతగింజలపొడి, కారంలో గుర్రపు లద్దె ఎండబెట్టి కలిపేస్తున్నారట, కాదేదీ కల్తీ కనర్హం?

నూనెలో జరిగే కల్తీ ఇక మరేదానిలోనూ జరగదంటున్నారు, ఇందులో చనిపోయిన జంతువులనుంచి తీసిన కొవ్వును కూడా నూనెగా కల్తీ చేస్తున్నారు. నేతిలో,వెన్నలో కల్తీ.

వీటి సంగతెలాగూ ఇంతే అనుకుంటే పచ్చి కాయగూరలలో కల్తీ, ఆనప,పొట్ల, పుచ్చ, దోస లాటి కాయలు బాగా పెరగడానికి ఇంజంక్షన్లు చేస్తున్నారు.అన్ని కాయగూరలమీదా పురుగు మందుల అవశేషాలే.

Posted on నవంబర్ 24, 2015

17

**43.చాదస్తం**

”మీదంతా చాదస్తం పంతులుగారూ! చెప్పిన మాటెవరు వింటారీరోజుల్లో” అన్నాడు మా సత్తిబాబు.
”అవునా నా మాటలన్నీ చాదస్తమేనంటావా! ఏంటోనయ్యా!! ఒకప్పుడు నేనూ ఇలాగే అనుకున్నా పెద్దవాళ్ళు చెప్పినప్పుడు, అప్పుడు అర్థం కాలేదనుకో!!! కాలంరావాలి దేనికైనా, అర్థం చేసుకోడానికి కూడా సుమా” అని ముగించి ఉయ్యాలలో కూచున్నా. అన్నన్నా! ”ఎంత మాటన్నాడూ! నాది చాదస్తమా, అన్నట్టూ ఈ చాదస్తం” అన్న మాటెలాపుట్టిందబ్బా అనుకుంటే ఇలా అనిపించింది.

అక్షరం అంటే నాశనం లేనిదని అర్థం. ఇటువంటి ఒక పొట్టి అక్షరాన్ని పలకడానికి పట్టే సమయాన్ని ఒక మాత్ర అన్నారు. ఒక పొడుగు అక్షరాన్ని పలికే సమయానికి ద్విమాత్ర అనగా రెండు మాత్రల సమయం అన్నారు. వీటినే లఘువు, గురువు అన్నారు. వీటికి సంకేతాలు కూడా ఉన్నాయి లఘువు I గురువు U గుర్తుతోనూ సూచిస్తారు. ఇటువంటి లఘువులు గురువులు మూడు కాని ఐదు కాని చేరిన పదాన్ని ఒక గణం అన్నారు. వీటికి పేర్లూ పెట్టేరు. అవే, న,జ,భ,జ,ర ఇలా. కొన్ని గణాల తో కలిసి చెప్పినదాన్ని పద్యపాదం అన్నారు. అటువంటి నాలుగుపాదాలున్నదానిని ఒక వృత్తం అన్నారు. ఈ పద్యాలకీ పేర్లున్నాయి. అవీ చిత్రంగానే ఉంటాయి. మత్తేభం అంటే ఏనుగు, శార్దూలం అంటే పెద్దపులి, ఆటవెలది అంటే భోగస్త్రీ ఇలా కొన్ని పద్యాల పేర్లు. వీటిమీద కొన్ని లోకోక్తులూ ఉన్నాయి. ‘కందం కట్టినవాడే కవి పందినిపొడిచినవాడే బంటూ’ అనీ, ‘సీసం కవికి కంచరికీ తేలికే’ అని ఇలా కొన్ని.

Posted on ఫిబ్రవరి 10, 2016

4

56.కాటికి కాళ్ళు జాపడం.

ఎవరి కాళ్ళు వాళ్ళు కాటికేసి జాపి పడుకోరు, చచ్చేటపుడు, మరొకరు జాపుతారు
జీవి శరీరంలో ఉన్నంత సేపు శివం,చిలక ఎగిరిపోయిన తరవాత, అదే హంస మంత్రం ఆగిన తరవాత, ఇది శవం. జీవుడు శరీరంలోని తొమ్మిది రంధ్రాలలో ఒక దాని గుండా గుండా బయటికిపోయి అనంతంలో కలుస్తాడు. అవి శరీరంలో ఊర్ధ్వభాగంలో ఏడు అధోభాగంలో రెండు రంధ్రాలు. ఇవి కాక మరో రంధ్రమూ ఉంది, కాని అది మూసుకుపోయి ఉంటుంది, అదే బ్రహ్మ రంధ్రం. అదేమని అనుమానం కదూ! చిన్న పిల్లలని అనగా నెలల పిల్లల్ని చూడండి, పరిశీలించి. తలమీద మధ్యలో ఒక చిన్న గుంటలా ఉంటుంది. అక్కడ చెయ్యి వేసి చూడండి హృదయ స్పందన వినిపిస్తుంది. దీనినే ”మాడు” అనీ అంటారు, అదే బ్రహ్మ రంధ్రం.
కొంతమంది పిల్లలలో ఆ హృదయ స్పందన బయటికే కనపడుతుంది కూడా, బ్రహ్మ రంధ్రం మీది చర్మం గుండెతో పాటుగా స్పందిస్తూ. ఇది వయసుతో పాటు గట్టిబడి మూసుకుపోతుంది. ఈ మార్గాన్ని ఛేదించుకుని ఊర్ధ్వంగా జీవుడు శరీరం వదలడమన్నది, చాలా అరుదు, ఎవరో మహానుభావులకుగాని సామాన్యులకు జరుగదు, వారే జ్ఞానులు.
సామాన్యులందరికి శరీరాన్ని తగలబెట్టేటప్పుడు ఇది విచ్చుకుంటుంది, దానినే ’కపాల మోక్షం’ అంటారు. దారి తప్పేం కదూ!
ఇప్పుడంటే అందరిని చివరికాలమొస్తే హాస్పిటల్ లో పారేస్తున్నారు,ఒంటరిగా దిక్కులేని చావు చావమని గాని , పూర్వం బంధువులు, మిత్రులు అందరూ చూస్తుండగానే హంస లేచిపోయే సమయం వచ్చినపుడు, మంచం మీంచి భూమి మీదకి దింపేవారు. అలా దింపినవారిని దక్షణానికి అగ్రాలుండేలా వేసిన దర్భల మీద దక్షణంగా తల ఉంచి పడుకోబెట్టి, కొడుకులు తులసి తీర్థం పోసేవారు, ఇంకా ఏమైనా ఆశ ఉండి బతుకుతారేమోనని, తల దక్షణానికి పెట్టేరు కదా అందుచేత కాళ్ళు ఉత్తరానికే చాచుతారు.

Posted on ఫిబ్రవరి 5, 2016

11

**57.ఒత్తిడి. (టెన్షన్)**

ఒత్తిడి అనేక రూపాల్లో ఉంటోంది, నేటి కాలానికి. నేటి కాలంలో ఒత్తిడే ప్రాధానమైనదీ అయిందేమో, anxiety neurosis కూడా ఇందులో భాగమేననుకుంటా.
జీవితంలో ఒత్తిడి కొంత వరకు అవసరమే, అదెలాగంటే ఒక పని చెయ్యాలనుకుంటే, కొంతమంది రేపు, రేపు అని వాయిదాలేస్తూ ఎప్పటికి మొదలే పెట్టలేరు. ఇటువంటి వారికి విరుగుడుగా కొంత కాలాన్ని కూడ నియమించుకుంటే అదే ఒత్తిడి అవుతుంది. ఇది స్వయంగా నియమించుకున్నదీ కావచ్చు, మరొకరు నియంత్రించేదీ కావచ్చు. కొంత మంది మీద ఈ ఒత్తిడి చాలా అద్భుతమైన ఫలితాలూ ఇస్తుంది, మరి కొందరి పై భయంకర పరిణామాలకీ దారి తీస్తుంది. నేటి కాలంలో ఉద్యోగులందరికి ఈ రోజువారీ ఒత్తిడి అధికమే అయిపోతూ ఉండి, మానసిక సమస్యలెక్కువై పిచ్చి డాక్టర్ల సంఖ్య, పొరబాటు మానసిక నిపుణుల సంఖ్య, మరి వీరిని అందరూ పిచ్చి డాక్టర్లే అంటున్నారు మరి, ఎక్కువైపోయింది.

ప్రతివారికి మానసిక సంతులనం తప్పుతో ఉంది
యాజమాన్యం లో ఉన్నవారు నిపుణులై ఉండి, ఉద్యోగుల పని తాహతును బట్టి వారికి పని అప్పగించి, సమయమూ ఇచ్చి, వనరులూ సమకూరిస్తే, చేసే పనిలో స్వాతంత్ర్యమిస్తే కొద్ది పాటి ఒత్తిడితో పనులు బాగానే జరుగుతాయి. కొన్నికొన్ని యాజమాన్యాలు కిందివారికి పని అప్పజెప్పడమే తప్పించి మిగిలిన వనరుల గురించి ఆలోచించవు. నాకీ పని కావాలి అంతే. పని అప్పగించిన మరునాటి నుంచే ఒత్తిడి ప్రారంభిస్తారు, ఏమయింది? ఏం చేసేరు అంటూ. ఇది ఒత్తిడిని పెంచడమే. మరో చిన్న మాట కూడా, ఇలా పనిని అప్పగించుకున్నవారు మెతక మనుషులైతే వారి బాధ వర్ణనాతీతం. ఈ ఒత్తిడి కొద్ది మోతాదులో అవసరమే కాని ఎక్కువైతే మాత్రం భయంకరమైన ఫలితాలిస్తుంది. వ్యక్తుల మధ్య సంబంధాలు కూడా చెడిపోతాయనడం లో సందేహం, అనుమానం లేదు. ఒత్తిడి పెంచితే కొంతమంది మొండివాళ్ళయిపోతారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sarma+Kalakshepam+Kaburlu+Pitva+Pitva+Punah+Pitva**

* * *